మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
మంగళవారం | 8 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 11

## అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి



6 లో




11 లో



# ప్రపంచ మార్కెట్లో మన ఎంఎస్ఎంఈలు!

- పరిశ్రమల రాణింపునకు ఎగుమతులకు కొత్త ద్వారాలు
- 200కు పైగా ఎంఎస్ఎంఈలు.. 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు
- 100 ఎగుమతి ఒప్పందాలు, రూ. 100 కోట్ల వ్యాపార అవకాశాలు లక్ష్యం
- ఏపీ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఎంఎస్ఎంఈలను కొత్త అంతర్జాతీయ మార్కెట్లను చేరువ చేసేందుకు కృషి
- ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ మనోహరన్

**పి.మీరాహుస్సేన్ ఖాన్**

రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు దేశీయ మార్కెట్లకే పరిమితం కాకుండా ప్రపంచ మార్కెట్లలో పోటీపడే స్థాయికి ఎదగాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామిక వాతావరణాన్ని బలోపేతం చేస్తూ 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' విధానంతో ఉద్యోగాలను కోరుకునే వారిని ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

-విజయవాడ, మనంబ్యూరో



# సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

- ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పీజీఆర్ఎస్
- నాణ్యమైన సేవలు అందించడం అధికారుల బాధ్యత
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 171 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

10 లో



# 'లోకల్ టాలెంట్ - లోకల్ ఇన్కమ్'కు ప్రోత్సాహం

- కంటెంట్ క్రియేషన్ స్టూడియో, ల్యాబ్లను సద్వినియోగం చేసుకోవాలి
- యువత సృజనాత్మకతకు కంటెంట్ క్రియేషన్ స్టూడియో వేదిక
- పర్యాటక, సాంస్కృతిక వైభవానికి డిజిటల్ ప్రచారం

11 లో



## అర్హులైన అందరూ పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**▶▶ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట సెప్టెంబర్ 7 మనం న్యూస్: అర్హులైన అందరూ నూతనంగా పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే ఉద్దేశంతో, నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభమైందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారందరూ తప్పనిసరిగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే, గతంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ దరఖాస్తు ఆన్లైన్లో నమోదైందో లేదో సమీప గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఇప్పటికే ఆన్లైన్ అయి ఉంటే మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఆన్లైన్ కాకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత గడువులోపు దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే రాజగోపాల్ కోరారు.

## నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

**▶▶ రూ.3.37 కోట్లతో ఆర్అండ్‌బి రోడ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 7 మనం న్యూస్: నియోజకవర్గంలో రహదారులు ,విద్య, తాగునీరు ,విద్యుత్ ,గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెనుగంచిప్రోలు, వత్సవాయి మండల పరిధిలోని దెబ్బతిన్న ఆర్అండ్బీ రహదారుల పునర్నిర్మాణ పనులకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం శంకుస్థాపన చేశారు. పెనుగంచిప్రోలు శృతి కన్వెన్షన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సహకారం, ఆర్అండ్బీ శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.3.37 కోట్లతో సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారుల పునర్నిర్మాణం పెనుగంచిప్రోలు,వత్సవాయి మండల పరిధిలోని ముచ్చింతల, వత్సవాయి, వేమవరం, గుమ్మడిదూరు, అనిగండ్లపాడు, కాకరవాయి తదితర ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులను సుమారు రూ.3 కోట్ల 37 లక్షల వ్యయంతో, దాదాపు 8 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపడుతున్నారు.ఈ రహదారుల పునర్నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా రవాణా వాహనాలు, ద్విచక్ర వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారులు, విద్య, తాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు త్వరితగతిన జరిగేలా ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా వరదలతో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం, సురక్షితమైన రాకపోకలకు రహదారులను అందుబాటులోకి తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పాలనలో మున్సిపాలిటీలో అటకెక్కిన అభివృద్ధి

**▶▶ స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ విజయం ఖాయం**

**▶▶ కాంగ్రెస్ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7 మనం న్యూస్: కూటమి పాలనలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో అభివృద్ధి అటకెక్కిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. జగ్గయ్యపేట పట్టణంలో రెండో రోజు గడపగడపకు ప్రజా పోరుబాట కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం ఉత్సాహంగా నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని 13వ వార్డులో ప్రతి గడపను తట్టి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి మౌలిక వసతులను మెరుగుపరిచామని, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో అభివృద్ధి పనులతో ముందుకు సాగిన మున్సిపాలిటీ నేడు నిర్లక్ష్యానికి గురవుతోందని, పారిశుధ్యం పడకేసిందని, రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి కార్యాలయాల్లో కూర్చుని ప్రకటనలు చేయడం కాదని, ప్రజల గడప వద్దకు వెళ్లి వారి కష్టాలను కళ్లారా చూడాలనే ఉద్దేశంతోనే గడపగడపకు ప్రజా పోరుబాట చేపట్టామని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను నమోదు చేసుకొని, ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేయడం ఖాయమని తన్నీరు నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత కూటమి పాలనను బేరీజు వేసుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజా తీర్పు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యలను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్, వార్డ్ అధ్యక్షులు ఆటిపాముల వెంకన్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత



**▶▶ రూ.3.37 కోట్లతో ఆర్అండ్బీ రోడ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట సెప్టెంబర్ 7 మనం న్యూస్: నియోజకవర్గంలో రహదారులు ,విద్య, తాగునీరు ,విద్యుత్ ,గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెనుగంచిప్రోలు, వత్సవాయి మండల పరిధిలోని దెబ్బతిన్న ఆర్అండ్బీ రహదారుల పునర్నిర్మాణ పనులకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం శంకుస్థాపన చేశారు. పెనుగంచిప్రోలు శృతి కన్వెన్షన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సహకారం, ఆర్అండ్బీ శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.3.37 కోట్లతో సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారుల పునర్నిర్మాణం పెనుగంచిప్రోలు,వత్సవాయి మండల పరిధిలోని ముచ్చింతల, వత్సవాయి, వేమవరం, గుమ్మడిదూరు, అనిగండ్లపాడు, కాకరవాయి తదితర ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులను సుమారు రూ.3 కోట్ల 37 లక్షల వ్యయంతో, దాదాపు 8 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపడుతున్నారు.ఈ రహదారుల పునర్నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా రవాణా వాహనాలు, ద్విచక్ర వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారులు, విద్య, తాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు త్వరితగతిన జరిగేలా ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా వరదలతో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం, సురక్షితమైన రాకపోకలకు రహదారులను అందుబాటులోకి తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఫేక్ ప్రచారానికి వాస్తవాలే

# బ్రహ్మాస్త్రం

**2047 నాటికి ఏపీని నంబర్ వన్గా తీర్చిదిద్దుతాం. సీఎం చంద్రబాబు నాయుడు**

**ఎన్టీఆర్ భవన్లో టీడీపీ ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు..**

**అవకాశాలను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపు.**

**శిక్షణ తరగతులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**మంగళగిరి,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** రాష్ట్ర అభివృద్ధికి అనేక అవకాశాలు మన ముందున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆంధ్రప్రదేశ్ను 2047 నాటికి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భవన్లో టీడీపీ ఎమ్మెల్యేలకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని, పాలన, అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్షాల ప్రచారంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. రాజకీయ నాయకులు వర్తమాన పరిస్థితులను అర్థం చేసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. మనకు వచ్చే ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తొలిసారిగా లీడర్షిప్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

### నీటి సమస్య పరిష్కారమే ప్రాధాన్యత.

రాష్ట్రంలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి కోసం స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపొందించామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్ర నివేదికను తయారు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నెలలో నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నానని సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, విద్యా ప్రమాణాల కారణంగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలల వైపు వస్తున్నారని తెలిపారు.

### సంక్షేమంలో మాట తప్పం.. ప్రతి కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం

ఇప్పటివరకు రూ.73 వేల కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు నాయుడు గారి తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అర్హులైన ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం అందిస్తున్నామని చెప్పారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు స్త్రీశక్తి ద్వారా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.

### పోలవరం, అమరావతిపై స్పష్టమైన లక్ష్యం

రాష్ట్ర ప్రతిష్టకు ప్రతీకలైన పోలవరం, అమరావతి ప్రాజెక్టులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. విశాఖ రీజియన్కు అనేక రకాల పెట్టుబడులు వస్తున్నాయని, రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను మరింత పెంచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.. రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను పూర్తిగా రద్దు చేశామని చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన సర్వే రాళ్లపై ఉన్న బొమ్మలను తొలగించామని, పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర వేసి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు, భూయజమానుల హక్కులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని స్పష్టం చేశారు.

### 'హిట్.. రన్.. హైడ్' రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

ప్రతిపక్షాల ఫేక్ ప్రచారంపై టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు నాయుడు సూచించారు. ఫేక్ ప్రచారానికి వాస్తవమే బ్రహ్మాస్త్రం అని పేర్కొంటూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వాస్తవాలతో వివరించాలని అన్నారు.రాష్ట్రంలో మంచి జరుగుతున్న ప్రతిసారీ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి సిద్ధమవుతుందని విమర్శించారు. డీఎస్సీ విషయంలోనూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక డీఎస్సీ కూడా పెట్టని వ్యక్తి మనల్ని విమర్శిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షం తీరు 'హిట్.. రన్.. హైడ్..' అన్న విధంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించడం ద్వారా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెదేపా ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## పెన్షన్‌ల పండుగ రానే వచ్చింది



**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పెన్షన్ ల పండుగ రానే వచ్చింది.పెన్షన్ ఆశిస్తూ అర్హత కలిగిన అందరూ తమ గ్రామ సచివాలయాలలో నుండి7-9-2026 నుండి 16-9-2026 వరకు తమ పెన్షన్ అప్లై చేసుకోవచ్చు. 17-9-2026 నుండి 21-9-2026 వరకు డిపార్ట్మెంట్ వెరిఫికేషన్ మరియు ఇంటింటికి తిరిగి ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తారు. 22-9-2026 నుండి 24-9-2026 వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు స్క్రూటినీ చేసి అర్హుల పేర్లు రికమెండ్ చేస్తారు. 25-9-2026 నుండి 26-9-2026 వరకు సెర్ప్ బడ్జెట్ ప్రపోజల్ పంపి గవర్నమెంట్ నుండి అప్రూవల్ తీసుకుంటారు. అర్హులు అందరూ పెన్షన్ ఫారం లను సచివాలయంలో అప్లోడ్ చేయించుకోవాలని కోరుతున్నాను అని వి యస్ హెచ్ వి యం.ప్రసాదరావు .రంగామండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నారు.

## దళితులకు కేటాయించిన భూమిని దళితులకే ఇప్పించాలి



**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో ఎస్సీ మాదిగ సామాజిక తరగతులకు సంబంధించిన కుటుంబాలు 200 మంది. 1000 మంది జనాభా కలిగి ఉన్నారు. అందరూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించేవారు. మా గ్రామ పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 488/1 లో మాకు స్మశాన భూమి 36 సెంట్లు 36 సెంట్లుగా ఉంది. వాస్తవంగా పరిశీలనలో అక్కడ సుమారు 75 సెంట్లు భూమి ఉండాలి కానీ అంత భూమి లేదు. స్మశానం నిండినది ఎవరైనా చనిపోతే పూడ్చటానికి కూడా ఖాళీ లేకుండా భూమి అయిపోయింది. ఇంకా రెండు ఎకరాలు భూమి అవసరమై ఉన్నది ప్రభుత్వం జీవో నెంబర్ 12 35 ప్రకారం అధికారులు పరిశీలించి. అదేవిధంగా 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది ప్రభుత్వం వెంటనే ఆక్రమణకు గురైన భూమి సర్వే చేసి దళితులకు కేటాయించిన భూమిని దళితులకు ఇప్పించవలసిందిగా అదేవిధంగా చుట్టూరు పారి గోడ షెడ్డు నిర్మించాలని నిధులు కేటాయించాలని నందిగామ తాసిల్దార్ గారికి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె గోపాల్, పెద్దవరం గ్రామ ప్రజలు మార్కపూడి గిరిబాబు, గడ్డం కూమార్ బాబు,కర్ల సుధాకర్, పాల్గొన్నారు.

## మగల్లు గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** నందిగామ మండలం మాగల్లు గ్రామము లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఆ గ్రామంలోని ప్రజలను భయభ్రాంతుల కు గురించేసింది. సరదగా మంచి అహలధాకరం గా సాగిపోతుంది అనుకోని ఎవరి ఇస్టానుసరం వాళ్ళు సౌండ్ బాక్సలు, డాన్స లతో సాఫిగా సాగుతున్న తరుణంలో అనుకోకుండా ఒకరికొకరు మాట మాట అనుకోని గొడవ పడి చివరికి ఇరు వర్గాలుగా చిలిపోయి కర్రలతో దాడులకి పాల్పడ్డారు.ఈ దాడి లో కొందరికి గాయలు అయినాయి క్షత్తగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకరికి తల భాగనా తీవ్ర గాయం అయినది గుండెపోగు గోపి అనే వేక్తి ని ప్రభుత్వ వైద్యాధికారులు విజయవాడ లోని వైద్య శ్యాలకు మెరుగైన చికిత్స కోసం పంపించినారు. ఈ ఘర్షణలో నందిగామ కార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము నాగేశ్వరరావు ( పండు ) అతని తమ్ముడు బుజ్జి కి తీవ్ర గాయాలు అయ్యాయి.పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు రేపటి సంచికలో తెలియపరుస్తాము.









## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వద్ద నిరాహార దీక్ష



**నందిగామ,సెప్టెంబర్ :** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఉపాధ్యాయురాలిని స్వరూప రాణి కుటుంబానికి న్యాయం చేయాలని, యాజమాన్యం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని స్వరూప రాణి కుటుంబ సభ్యులు, ప్రిన్సిపాల్ రమేష్ పవారి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. న్యాయం జరిగే వరకు నిరసన దీక్ష కొనసాగుతుందని తెలిపారు.

## సాంస్కృతిక, విజ్ఞాన సేవలకు కన్సల్టెన్సీ సర్వీస్ ప్రారంభం



**హైదరాబాద్ ,సెప్టెంబర్7(మనం న్యూస్):** సాంస్కృతిక, విజ్ఞాన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వినూత్న రీతిలో నిర్వహిస్తూ, ఇతరులను ప్రోత్సహించడంతో పాటు సేవా రంగంలో సూచనలు, సలహాలు అందించేందుకు 'తుర్లపాటి సాంస్కృతిక విజ్ఞాన కన్సల్టెన్సీ సర్వీసెస్' (టిసికెసిఎస్) ను ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తుర్లపాటి నాగభూషణరావు తెలిపారు.కోకాపేటలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆకాశవాణి సీనియర్ న్యూస్ రీడర్, దూరదర్శన్ ప్రయోక్త పోణంగి బాల భాస్కర్ సంస్థ లోగోను సూత్రప్రాయంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల భాస్కర్ మాట్లాడుతూ, సంస్కృతిని కాపాడుతూనే జ్ఞానాన్ని పంచుతూ, సృజనాత్మకతకు దిశానిర్దేశం చేసేలా టి.సి.కె.సి.ఎస్. ఎంచుకున్న లక్ష్యం ఆదర్శప్రాయంగా ఉందని అన్నారు. భావితరాలకు విలువైన సాంస్కృతిక, విజ్ఞాన వారసత్వాన్ని అందించడంలో టి.సి.కె.సి.ఎస్. ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.పుస్తక ప్రచురణతో పాటు విజ్ఞాన, వినోద, సాంస్కృతిక అంశాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైనింగ్, సూచనలు, సలహాలు, కార్యక్రమాల రూపకల్పన తదితర సేవలను సంస్థ అందిస్తుందని తుర్లపాటి నాగభూషణరావు సభకు వివరించారు.

## పుష్కరిణి ఆక్రమణలపై హిందూ సంఘాలు నిరాహార దీక్ష




**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** శుఖ శ్యామలాంబ సమేత రామ లింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సోమేశ్వర స్వామి పుష్కరిణి ( కోనేరు) పై ఆక్రమణల తొలగింపు విషయమై రెవెన్యూ అధికారులజాప్యం పై హిందూ సంఘాలు నేడు శివాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. కోనేరు ఆక్రమణలు తొలగించి దేవాదాయ శాఖకు ఆ స్థలాన్ని అప్పగించాలని హిందూ ధార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. కోర్టు దేవస్థానానికి అనుకూలంగాతీర్పు ఇచ్చిన దానిని అమలు పరచకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిరాహార దీక్షలు చేపట్టామని హిందూ సంఘాలు తెలిపారు. మొదటగా నిరాహార దీక్షలు మూడు రోజులు పాటు కొనసాగిస్తామని, ఈ మూడు రోజులలో కోనేరు అక్రమణ తొలగించి దేవస్థానానికి కోనేరును స్వాధీన పరచకపోతే సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని తెలిపారు.ఈ దీక్షలో కార్యక్రమం లో ఈవూరి సురేషు, ఎం.కామేశ్వరరావు, సంఘాల నాయకులు నకరికంటి నరేష్, తొర్లికొండ సీతారామయ్య. కొత్త సాంబశివరావు. టి కృష్ణ, ఎం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బిసి ఓటర్ల జాబితాలు చివరి ప్రచురణ, అధికారులతో సమావేశం



**నందిగామ,సెప్టెంబర్7(మనం న్యూస్):** సోమవారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి యస్ హెచ్ వి యం. ప్రసాదరావు. రంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం నిర్వహించు 'పబ్లిక్ గ్రీవెన్సెస్ రిడ్రసల్ ' (పీజీఆర్ఎస్) రివ్యూ మీటింగునకు హాజరు కావడం అయినది మరియు గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగముగా ఎస్సీ,ఎస్టీ,బిసి ఓటర్ల జాబితాలు ఫైనల్ పబ్లికేషన్ చేయు నిమిత్తము మండలములోని అందరూ పంచాయతీ కార్యదర్శులకు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించడం అయినది.

## పిజిఆర్ఎస్ కార్యక్రమం సత్వర పరిష్కారం

**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నందిగామ ఆర్డీవో జి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నందిగామలో నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 15 వినతులు/ి ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. శాఖల వారీగా అందిన వినతుల వివరాలు రెవెన్యూ - 10 ఎలక్ట్రిసిటీ -2 పంచాయతి రాజ్ - 1 సివిల్ సప్లయ్ - 1 పోలీస్ - 1 ఆర్డీవో మాట్లాడుతూ, ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వాస్తవస్థితి మేరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని తెలియ జేయండమైనది.



# స్వరూప రాణి కుటుంబానికి న్యాయం చేయాలి

- **శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం హామీ నిలబెట్టుకోవాలి**
- **న్యాయం కోసం నిరాహార దీక్షకు సిద్ధమైన ప్రిన్సిపల్ రమేష్ పవారి**



**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కొత్త స్వరూప రాణి 2024 సంవత్సరంలో పాఠశాల యాజమాన్యం నిర్వహించిన క్యాంపెయినింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా తీవ్ర ఎండకు గురై అస్వస్థతకు లోనై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో స్వరూప రాణి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని, కుటుంబాన్ని ఆదుకుంటామని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఘటన జరిగి చాలా కాలం గడిచినా ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వరూప రాణికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో ఒకరు ఇంజనీరింగ్ చదువుతుండగా, మరొక కుమార్తె కూడా ఉన్నత విద్యలో చేరాల్సిన పరిస్థితి ఉంది. ప్రస్తుతం వారి విద్యా, కుటుంబ బాధ్యతలన్నీ స్వరూప రాణి తండ్రిపైనే పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలుమార్లు యాజమాన్యాన్ని ఆశ్రయించినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు. ఈ విషయం మొత్తం తెలుసుకున్న ప్రస్తుతం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ పవార్ స్వరూప రాణి కుటుంబానికి న్యాయం జరగాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. యాజమాన్యం స్పందించి స్వరూప రాణి ఇద్దరు కుమార్తెల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే నందిగామ రైతుపేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వద్ద టెంటు ఏర్పాటు చేసి నిరాహార దీక్ష చేపడతానని ప్రిన్సిపల్ రమేష్ పవారి తెలిపారు. స్వరూప రాణి పిల్లలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మీడియా మిత్రులు, ప్రజాసంఘాలు, సామాజిక సేవా సంస్థలు మరియు ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో స్వరూప రాణి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు.

# దేవుడి ఆస్తి.. కాపాడాల్సిందే

- **రామలింగేశ్వర స్వామి భూమికి హైకోర్టు రక్షణ**
- **ఆక్రమణదారులకు చెంపపెట్టు. షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేతకు రంగం సిద్ధం**
- **79 సెంట్ల దేవస్థాన భూమిపై హైకోర్టు కీలక తీర్పు**

**నందిగామ,సెప్టెంబర్7(మనం న్యూస్):** నందిగామ లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమి ఆక్రమణ వ్యవహారంలో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సర్వే నంబర్ 822-2లోని 79 సెంట్ల దేవస్థాన భూమి ఆక్రమణకు గురైందని పేర్కొంటూ కొనసాగిన న్యాయపోరాటానికి ఎట్టకేలకు ఫలితం లభించింది. దేవస్థాన భూమే అని తేల్చిన కోర్టు దేవస్థాన భూమిలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్తో పాటు ఇతర అక్రమ నిర్మాణాలను తొలగించాలని, తీసుకున్న చర్యలపై మూడు వారాల్లో హైకోర్టుకు నివేదిక సమర్పించాలని కోర్టు ఆదేశించినట్లు సమాచారం. వంశపారంపర్య ధర్మకర్త పోరాటానికి ఫలితం దేవస్థాన భూమి పరిరక్షణ కోసం వంశపారంపర్య ధర్మకర్త, దేవస్థాన చైర్మన్ రాజా వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల



వాదనలు విన్న అనంతరం కోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

### దేవుడి ఆస్తి.. కాపాడాల్సిందే

దేవస్థాన భూమిని తిరిగి దేవస్థానానికి దక్కేలా చేయడంలో చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ చేసిన అహర్నిశల కషి, న్యాయపోరాటం కీలకంగా నిలిచిందని భక్తులు, స్థానికులు పేర్కొంటున్నారు. హైకోర్టు తీర్పుతో షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేతకు రంగం సిద్ధం కావడంతో నందిగామలో ఈ వ్యవహారం హాట్టాపిక్గా మారింది.

## పెద్ద రామాలయంలో సీతారామునికి వెండి పాద పద్మాల సమర్పణ

- **కార్యక్రమంలో పాల్గొన్న యువనేత శ్రీరాం చిన్నబాబు**



**జగ్గయ్యపేట: సెప్టెంబర్ 7 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని ప్రసిద్ధ పెద్ద రామాలయంలో శ్రీ సీతారాముల వారికి వెండి పాద పద్మాలను సమర్పించే పవిత్ర కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం జగ్గయ్యపేటలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవాలయం నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల శ్రీరామ నామస్మరణతో వెండి పాద పద్మాలను పెద్ద రామాలయానికి శోభాయాత్రగా తీసుకువెళ్లారు. అనంతరం దైవజ్ఞుల సూచనల మేరకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ సీతారాముల వారికి వెండి పాద పద్మాలను సమర్పించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సతీమణి శ్రీరాం శ్రీదేవి (అమ్మాజీ) , శాసనసభ్యులు వారి సోదరులు జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పేరూరి కోటేశ్వరరావు, పేరూరి లక్ష్మీ నరసింహారావు ప్రముఖులు నేతలు పెద్ద సంఖ్యలో భక్తీలో పాల్గొన్నారు.



## కాకాని అరుణ, బాబు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు





**హనుమాన్ జంక్షన్,సెప్టెంబర్ 07 ( మనం న్యూస్ ):** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. గత 5 సంవత్సరాలుగా దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ, కాకాని బాబు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పసుపు కుంకుమ, పూలు పండ్లు, రూపు,నూతన వస్రం, కొబ్బరికాయలు అందించి ఈ సామూహిక సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అలాగే ప్రతి నెల వేంకటేశ్వర స్వామి వారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని సామూహిక వేంకటేశ్వర స్వామి వారి వ్రతాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఏకాదశి సోమవారం శ్రావణమాసం కావడంతో ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు ఇతర అర్చక స్వాముల మంత్రోచ్ఛారణల నడుమ సత్యన్నారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలు వ్రతం ఘనంగా నిర్వహించారు .. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## నందిగామలో కింగ్ ఇరానీ చాయ్ నూతన ప్రారంభోత్సవం






**నందిగామ,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** పట్టణంలోని నేషనల్ హైవే పక్కన, కింగ్ దాబా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్ ఇరానీ చాయ్ కేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. నందిగామ పట్టణ సీఐ పి. శ్రీను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కింగ్ దాబా యాజమాన్యం షేక్ మహబూబ్, ఆయన కుమార్తె జోహారకు సీఐ పి. శ్రీను శుభాకాంక్షలు తెలిపారు. నూతన వ్యాపార సంస్థ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ లో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ను ప్రారంభించిన సి ఐ రమేష్



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 7 ( మనం న్యూస్ ):** గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకులు రావటం అభినందనీయమని హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లొడ్డాని రమేష్ అన్నారు. సోమవారం హనుమాన్ జంక్షన్ లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5285 వ బ్రాంచ్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించిన రుణాలు అందించటమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడా రుణాలు అందించి వారి జీవనోపాధికి సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ ఇ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో సెంట్రల్ బ్యాంక్ శాఖలు తన రీజియన్ పరిధిలో హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ 48 వ దని అన్నారు.1911 ఈ బ్యాంకు స్థాపించారని అన్నారు. విజయవాడ రీజియన్ పరిధిలో 3 వేల కోట్లు డిపాజిట్లు ఉన్నాయని, అలాగే 5,300 కోట్ల రూపాయలు వివిధ రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. మెయిన్ బ్యాంకు ను సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రారంభించగా స్టాఫ్ కౌంటర్ ను రీజినల్ మేనేజర్, లాకర్ ను తెలుగు దేశం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లయన్ అట్లూరి శ్రీనివాస్, క్యాష్ కౌంటర్ ను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ మేనేజర్ పెనుమత్స గోపాల కృష్ణంరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎం. నవీన్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ నందిగం స్వామి, బి జే పి నాయకులు తోట మురళి, లయన్ కన్నికంటి రంగారావు, జెడ్పి టీ సి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, జి జోషిబాబు,యు ఎం గాంధీ,అల్లంశెట్టి రఘు రాజేంద్ర, లక్కోజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాలలో ఘనంగా భారీ గణేశుడి ఆగమనం

- **బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో కనుల పండువగా గణనాథుడి స్వాగతం**
- **భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు**



**జగ్గయ్యపేటసెప్టెంబర్ 7 మనం న్యూస్:** జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆగమనం కార్యక్రమం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. తొలిసారిగా గ్రామంలో భారీ స్థాయిలో నిర్వహించిన ఈ ఆగమనం కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గణనాథుడి ఆగమనాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. యువత ఉత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా, కన్నుల పండువగా సాగింది. బ్రదర్స్ యూత్ సభ్యులు గత మూడు సంవత్సరాలుగా ముక్త్యాల గ్రామంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తూ, గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. ఈ ఏడాది కూడా మరింత భారీ గణనాథుడిని ఏర్పాటు చేయడంతో పాటు, గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా భారీ స్థాయిలో ఆగమనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో బ్రదర్స్ యూత్ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. భక్తి, సేవ, ఐక్యతే లక్ష్యంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని బ్రదర్స్ యూత్ సభ్యులు తెలిపారు.

## పింఛన్ల దరఖాస్తుల స్వీకరణలో నిర్లక్ష్యం వద్దు

- **డివిజనల్ డెవలప్మెంట్ అధికారి స్వర్ణలత**



**పామర్రు సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డివిజనల్ డెవలప్మెంట్ ఉన్నతాధికారి టి.స్వర్ణలత ఆదేశించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ, సచివాలయాలకు వస్తున్న అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు ఇబ్బంది పడకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సచివాలయాలలో సాంకేతిక విభాగాలను పర్యవేక్షించే డిజిటల్ అసిస్టెంట్లతో పాటు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డేటా ఎంట్రీ, డాక్యుమెంట్ల అప్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి లూప్హోల్స్ లేకుండా, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పక్కాగా ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది జాప్యం చేయకుండా త్వరితగతిన ప్రక్రియను ముగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మేడమ్ హెచ్చరించారు. ఆమె నిర్వహించిన సెల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలు డిప్యూటీ ఎంపీడీవోలు పంచాయతీ విస్తరణ అధికారులు గ్రామ సచివాలయ ఉద్యోగులు ఈ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## ఈనం భూ బాధితుల రిలే నిరాహార దీక్షలు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 7 మనం న్యూస్:** ఈనం భూముల సమస్యను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలంటూ గత కొద్ది కాలంగా ఆందోళన చేస్తున్న జగ్గయ్యపేట ఈనం భూముల బాధితులు జెఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. సోమవారం పట్టణంలోని విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం వద్ద నుంచి భారీ ప్రదర్శనగా తరలివచ్చిన బాధితులు ఎన్టీఆర్ సర్కిల్లో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరాన్ని ఈనం బాధితుల సంఘం నేత రంగాపురం నరసింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఈ నామ్ భూ బాధితులు ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన మూడో సచివాలయానికి కంప్యూటర్



**పామర్రు, సెప్టెంబర్ 07:(మనం న్యూస్ ):** అర్హత గల వారి పింఛన్లు దరఖాస్తుల స్వీకరణకు ఆన్లైన్ చేసేందుకు కంప్యూటర్, ఇంటర్నెట్ లేక సౌకర్యం లేక ఖాళీగా ఉన్నా 3వ గ్రామ సచివాలయం కు ఉన్నతాధికారులకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో గత నాలుగు నెలల నుంచి కంప్యూటర్ లేక సిబ్బంది సేవలు అందించలేక పోవడం కూడా గ్రహించి వెంటనే మూడో సంచాలయం కి మండల ఎంపీడీవో కాండ్రు జ్యోతి డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని వెంకట సుబ్బారావు ఆదేశాలు మేరకు యుద్ధ ప్రాతిపదికన కంప్యూటర్ ని అందించిచారు. దాంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి సిబ్బంది ప్రజలకు సేవలు అందించడం ప్రారంభించారు. ఒక్కో సచివాలయానికి రెండేసి కంప్యూటర్లు ఉండవలసి ఉండగా కనీసం మూడో సచలంలో ఒక కంప్యూటర్ కూడా లేకపోవడాన్ని గుర్తించారు. ప్రజలు సేవలు అందించేందుకు గాను పంచాయతీ కార్యదర్శులు లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకునేవారు ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు మేధావులు విమర్శించారు. ఎట్టకేలకు నాలుగు నెలల నుంచి లేని కంప్యూటర్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అందించడంతో సేవలందించడం లో నిమగ్నమైన సిబ్బందితో సచివాలయం కళకళలాడింది.

## ముక్త్యాల చెన్నకేశవ స్వామి ఆలయంలో చోరీ

- **వెండి, బంగారు ఆభరణాల అపహరణ**



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 7 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల చెన్నకేశవ స్వామి వారిఆలయంలో ఆదివారం రాత్రి భారీ చోరీ జరిగింది. చిల్లకల్లు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారికి అలంకరించి ఉన్న సుమారు ఐదు కిలోలకు పైగా వెండి వస్తువులు, 6 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు ఆలయ అధికారులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు చోరీ జరిగిన ఆలయాన్ని పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

## ఉత్తమ క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్‌కు అవార్డు



**గుంటూరు; సెప్టెంబర్ 7 (మనంప్రతినిధి):** క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేసిన గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్‌ను ఆంధ్రప్రదేశ్ ఉత్తమ క్రీడాభివృద్ధి అధికారి అవార్డుతో సత్కరించారు. జిల్లాలో క్రీడాకారుల ను ప్రోత్సహించడం, క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడా కార్యక్రమాల ను సమర్ధవంతంగా నిర్వహించడం తదితర అంశాల్లో అఫ్రోజ్ ఖాన్ చేసిన విశేష కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ, ఐఏఎస్ అఫ్రోజ్ ఖాన్ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా క్రీడల అభివృద్ధికి మరింత కృషి చేసి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల లీడర్షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్‌లో తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ,తో కలిసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

### గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో

## శ్రీ వీరభద్రస్వామి 25వ వార్షిక మహోత్సవం

**▸▸ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**గుంటూరు సెప్టెంబర్ : 7( మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో కొలువై ఉన్న శ్రీ వీరభద్రస్వామి వారి 25వ వార్షిక మహోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ కి పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఏఆర్ డీఎస్పీ శంకరయ్య దంపతులతో కలిసి జిల్లా ఎస్పీ స్వామివారికి ప్రత్యేక పూజలు,హోమ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ పూజారి వంశీ ఆధ్వర్యంలో ఐదుగురు వేద పండితులు ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, శ్రీ వీరభద్రస్వామి వారి వార్షిక మహోత్సవం సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని తెలిపారు.పోలీస్ సిబ్బంది సంక్షేమం, కుటుంబాల శ్రేయస్సు,జిల్లా ప్రజల శాంతి భద్రతలు సక్రమంగా కొనసాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం జిల్లా పోలీస్ యంత్రాంగానికి చెందిన అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు,భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.1200 మందికి అన్నదాన కార్యక్రమం.వార్షిక మహోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం 7 గంటలకు సుమారు 1,200 మందికి భోజన ఏర్పాట్లు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ వీరభద్రస్వామి ఆలయ పూజారి, ఐదుగురు వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ శంకరయ్య దంపతులు, ఏఆర్ఆర్ఐలు శ్రీనివాస్ రెడ్డి,కృష్ణయ్య, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్అధికారులు,సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు,పిఆర్వో శ్రీనివాసరావుతో పాటు పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.శ్రీ వీరభద్రస్వామి వారి ఆశీస్సులతో జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలందించాలని, గుంటూరు జిల్లాలో శాంతి భద్రతలు, సుఖశాంతులు నెలకొనాలని పోలీస్ అధికారులు,సిబ్బంది ఆకాంక్షించారు.





## అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ

**గుంటూరు, సెప్టెంబర్ 7(మనం న్యూస్ ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారం నాణ్యతతో కూడినదై ఉండాలని జిల్లాకలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం అర్జీలను అందజేస్తుంటారని వారి అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యంకాని అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలనికలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈవోవి.జ్యోతి బసు,డ్వామా పిడి శంకర్, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు,లక్ష్మీ కుమారి,జిల్లా మైనారిటీ ఆఫీసర్‌జె.పార్థసారథి ప్రజల నుంచి ప్రజా సమస్యల ను స్వీకరించి సంబంధిత అధికారుల కు అంద జేశారు. జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 525 అర్జీలు అందాయి.అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 284,పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 172 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 10 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 22 అర్జీలు,గుంటూరు నగర పాలక సంస్థకు 35, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 2 అర్జీలు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు జిల్లా అటవీ అధికారి ఎం.హిమ శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, డి.టి.సి సీతారామి రెడ్డి ,జిల్లా ఉపాధి కల్పనా అధికారి అభినవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు పి.సత్యనారాయణ చౌదరి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ టి. నరసింహా రెడ్డి,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పరిపాలన, నాయకత్వ పటిమకు కొత్త దిశ చూపించేలా

# ‘తెలుగుదేశం లీడర్షిప్ కాంక్లేవ్’

**ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**గుంటూరు మంగళగిరి సెప్టెంబర్ : 7 (మనం న్యూస్ ప్రతినిధి )**తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సెప్టెంబర్ 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ‘తెలుగుదేశం లీడర్షిప్ కాంక్లేవ్‘ ఘనంగా ప్రారంభమైంది. పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కాంక్లేవ్, పార్టీకి కొత్త దిశానిర్దేశం చేయడంతో పాటు నాయకత్వ నిర్మాణంలో సరికొత్త శకానికి నాంది పలకనుంది.పార్టీని బలోపేతం చేయడం,కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహించడం,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా నాయకులు తమ ప్రతిభను, నాయకత్వ పటిమను ఎలా పెంపొందించుకోవాలో ఈ కాంక్లేవ్లో ప్రత్యేకంగా చర్చిస్తున్నామన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి, భవిష్యత్ కార్యాచరణపై పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజలతో నిరంతరం అనుసంధానమై ఉండేలా ’ఇంటింటికీ తెలుగుదేశం’వంటి కార్యక్రమాల ద్వారా ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




ఒక నియోజకవర్గంలో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను మిగిలిన నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో పంచుకోవడానికి ఈ కాంక్లేవ్ ఒక అద్భుత వేదికగా నిలుస్తుందన్నారు. ఒకరికొకరు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా స్థానిక సమస్యలకు సరికొత్త పరిష్కారాలను అన్వేషిస్తున్నామన్నారు.

## 22 (ఎ) కేసులు త్వరగా పరిష్కరించాలి



**గుంటూరు, సెప్టెంబర్ 7 : (మనం న్యూస్ ప్రతినిధి)** 22 (ఎ) కేసులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నిర్దేశిత గడువులో పరిష్కారం కావాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారవేదిక,22 (ఎ) కేసులు తదితర అంశాలపై జిల్లా,మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీలు పట్ల స్పష్టమైన విచారణ చేయాలన్నారు. అర్జీలపై సంతృప్తికరమైన పరిష్కారం చూపించాలని, పరిష్కారం కాని వాటికి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ఆదేశించారు.ఎటువంటి పరిస్థితుల్లోనూ నిర్దేశిత సమయం దాటరాదని చెప్పారు.అధికారులందరూ ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఎండార్స్ మెంట్ సక్రమంగా ఇవ్వని అధికారులు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న సంగతి గుర్తించాలని అన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు పక్కాగా,సంతృప్తికర రీతిలో అందుటకు ప్రతి శాఖ శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సేవలు బాగా అందించడం ద్వారా మనకు సంతృప్తి లభిస్తుందని గ్రహించాలని ఉద్బోధించారు.పురపాలక సంఘాల పరిధిలో రహదారుల నిర్వహణపై దృష్టి సారించాలని ఆదేశించారు.జలధార క్రింద మంజూరైన చెరువు పనులు త్వరగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సన్నద్ధం



**ఎన్టీఆర్ జిల్లా నేతలతో సమావేశంలో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 7: మనం న్యూస్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా నాయకత్వం సన్నద్ధమవుతోంది. ఎన్నికల నిర్వహణ, పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సోమవారం విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి మక్కా మల్లికార్జునరావు , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ , జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , ఎమ్మెల్సీ వర్ల రామయ్య , ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ , బుద్ధా వెంకన్న తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడం, నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించడం, గ్రామ-మండల-జిల్లా స్థాయిలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర్థవంతంగా ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రజలకు అండగా నిలవడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకత్వంతో చర్చించి, నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఎన్నికలకు సన్నద్ధం చేయడంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీని మరింత బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకత్వం పిలుపునిచ్చింది.

# 16 వరకు కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ



**స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు**

గుంటూరు, సెప్టెంబర్ 7 : (మనం న్యూస్ ప్రతినిధి) రాష్ట్రంలో అర్హత కలిగిన మరింత మంది పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర బలహీన వర్గాలకు కొత్తగా అవకాశం కల్పిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద తాజాగా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల పరిశీలన నుంచి అర్హత నిర్ధారణ,ప్రభుత్వ ఆమోదం వరకు ప్రతి ప్రక్రియను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసి, అర్హులైన వారికి దశల వారీగా పింఛన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.వృద్ధాప్య పించనుకు వయస్సు ధృవీకరణ (ఆధార్) పత్రము, వితంతు పించను కొరకు భర్త ఆధార్,మరణ ధృవీకరణ పత్రము,ఒంటరి మహిళా పిందనుకు అవివాహిత కేటగిరిలో సంబంధిత తహాశీల్దారుజారీ చేసిన ఒంటరి మహిళా, ధృవీకరణ పత్రము, వివాహిత కేటగిరిలో కోర్టు ఆదాలత్ ద్వారా జారీ చేసిన విడాకుల దృవీకరణ పత్రము, దివ్యాంగుల పించనుకు 40% అంతకు మించి అంగవైకల్యము కలిగిన ( సదరమ్) సర్టిఫికెట్లను దరఖాస్తుతో పాటుగా స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు కార్యాలయాలలో 16వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.చేనేత/ మత్స్యకార / డప్పు కళాకారులు / చర్మకారులు / కల్లుగీత/ ట్రాన్స్ జెండర్ లు, వృద్ధాప్య / వితంతు/ ఒంటరి మహిళ/ వికలాంగులు సంబంధిత ధృవ పత్రాలతో సమర్పించాలని అన్నారు. దరఖాస్తులను స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది ఆన్ లైన్ చేసిన తదుపరి మండల, మునిసిపాలిటి,జిల్లా స్థాయి అధికారులు పరిశీలన అనంతరం 24వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని స్పష్టం చేశారు.అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఇప్పటివరకు పింఛన్ పొందని వారికి మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పింఛను దరఖాస్తుకు షెడ్యూల్ .సెప్టెంబర్ 7-16: దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నమోదు, ఈ-కేవైసీ ధృవీకరణ.

- సెప్టెంబర్ 17-21: సాధారణ అర్హత పరిశీలన.
- సెప్టెంబర్ 22-24: భౌతిక, శాఖాపరమైన ధృవీకరణ, అర్హత నిర్ణయం, సిఫారసు.
- సెప్టెంబర్ 25-26: సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోద ప్రక్రియ.
- అన్ని స్థాయిల్లో పరిశీలన పూర్తయిన అనంతరం అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా పింఛన్లు మంజూరు చేస్తారన్నారు.

అన్ని స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు కేంద్రాల్లో కొత్త పింఛన్ దరఖాస్తు సేవ అందుబాటులో ఉంటుందన్నారు.దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసిన అనంతరం సిస్టమ్ జనరేటెడ్ అక్నాలెడ్జ్మెంట్ అందజేస్తారన్నారు.అవసరమైన ధృవపత్రాలు.అన్ని కేటగిరీలకు సాధారణంగా ఆధార్ కార్డు, రైస్ కార్డు లేదా ఆదాయ ధృవపత్రంతో పాటు సంబంధిత కేటగిరీకి అవసరమైన ప్రత్యేక ధృవపత్రాలను సమర్పించాలి.

- వృద్ధాప్య పింఛన్: వయస్సు నిర్ధారణకు ఆధార్.
- వితంతు పింఛన్: భర్త మరణ ధృవపత్రం, భర్త ఆధార్ నంబర్.ఒంటరి మహిళ: వివాహిత అయితే కోర్టు/అదాలత్ విడాకుల డిక్రీ; అవివాహిత అయితే తహసీల్దార్ జారీ చేసే వివాహం కాని ధృవపత్రం.
- దివ్యాంగుల పింఛన్: 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ బెంచ్మార్క్ దివ్యాంగత్వాన్ని నిర్ధారించే ( సదరమ్) ధృవపత్రం.
- చేనేత కార్మికులు: చేనేత మరియు జౌళి శాఖ ధృవపత్రం.
- మత్స్యకారులు: మత్స్య శాఖ ధృవపత్రం.
- డప్పు కళాకారులు: సాంఘిక సంక్షేమ శాఖ ధృవపత్రం.
- సంప్రదాయ చెప్పుల తయారీదారులు: సాంఘిక సంక్షేమ శాఖ ధృవపత్రం.
- కల్లుగీత కార్మికులు: నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ధృవపత్రం.ట్రాన్స్జెండర్ లబ్ధిదారులు: జిల్లా వైద్య మండలి ధృవపత్రం.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షిక విచారణ..

- **నిర్ణీత గడువులో పరిష్కారం**
- **బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం**

గుంటూరు సెప్టెంబర్ : 7 (మనం న్యూస్ ప్రతినిధి): (పి జి ఆర్ ఎస్) లో 168 ఫిర్యాదుల స్వీకరణ - ఫిర్యాదుదారులకు పరిష్కారం అనంతరం సమాచారం అందించాలి: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనం కలిగిన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎస్) ద్వారా అందే ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన (పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ స్థాయి అధికారులు మరియు ఇతర పోలీస్ అధికారుల ద్వారా మొత్తం 168 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ, ఒక్కో వినతిని పరిశీలించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలి.(పి జి ఆర్ ఎస్) ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే ఆన్లైన్ విధానంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి,నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.పరిష్కారం అనంతరం ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా సమాచారం. ప్రతి పిటిష్న పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుని అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే పిటిషన్ను ముగించాలని అధికారులకు సూచించారు.తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి.ప్రజల సమస్యలకు కేవలం తాత్కాలిక పరిష్కారాలతో సరిపెట్టకుండా,సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.ప్రతి పోలీస్ అధికారి బాధ్యతతో, సేవాభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు సులభతరమైన ఫిర్యాదు నమోదు ప్రక్రియ.(పి జి ఆర్ ఎస్)కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియల్లో జిల్లా పోలీస్ సిబ్బంది సహకారం అందించారు.తమ సమస్యలను ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు.అన్నదాన కార్యక్రమాన్ని అభినందించిన ఎస్పీ.ఈ సందర్భంగా గుంటూరులోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్,సాయినగర్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రమణమూర్తి, సౌత్ డీఎస్పీ పూర్ణచంద్రరావు,ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,(పి జి ఆర్ ఎస్)సీఐ బిలాలుద్దీన్తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# మెగా డీఎస్సీ-2025లో టెట్ అర్హతలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**▶▶ స్పోర్ట్స్ డీఎస్సీ అభ్యర్థులపై వచ్చిన ఆరోపణలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్, శాప్ మేనేజింగ్ డైరెక్టర్ వివరణ**

**అమరావతి, సెప్టెంబర్ 7,(మనం ప్రతినిధి) :** స్పోర్ట్స్ కోటా ద్వారా నిర్వహించిన మెగా డీఎస్సీ-2025లో కొందరు అభ్యర్థుల టెట్ అర్హతలు, కుల ధ్రువీకరణ, క్రీడా సర్టిఫికెట్ల ప్రామాణికతపై వివిధ మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలలో ఏమాత్రం వాస్తవాలు కావని రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా మరియు ఖిఅక్క వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భరణి స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారిరువురు పాల్గొని అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, నిబంధనలు, సంబంధిత సంస్థల ధ్రువీకరణల ఆధారంగా కేసుల వారీగా వివరణ ఇచ్చారు.మెగా డీఎస్సీ-2025లో ఖీఉఖీ, విద్యార్హతలు, కేటగిరీ, క్రీడా అర్హతలను సంబంధిత నిబంధనలు, అధికారిక రికార్డులు, ధ్రువీకరణల ఆధారంగా కేసు వారీగా పరిశీలించామని తెలిపారు. అభ్యర్థులు పొందుపర్చిన ఏదైనా సర్టిఫికెట్ నకిలీదని లేదా అర్హత నిబంధనలకు విరుద్ధమని నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, అదే సమయంలో కేవలం ఆరోపణల ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా ప్రతి కేసును అధికారిక ఆధారాల ప్రాతిపదికన నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. నియామక ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అధికారిక ఆధారాల పరిశీలనకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వారు పేర్కొన్నారు.రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ శ్రీమతి తమీమ్ అన్సారియా టెట్ అర్హతపై స్పష్టమైన నిబంధనలను మరియు ఆరోపణలకు గురైన అభ్యర్థులకు సంబందిచిన విషయాలను వివరిస్తూ..టెట్ అర్హతపై స్పష్టమైన నిబంధనలుభారత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లో 1-8 తరగతుల ఉపాధ్యాయ నియామకాలకు ఖీఉఖీను ముఖ్యమైన అర్హతగా నిర్దేశించిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఖీఉఖీ అమలుకు ఎ..ఖుూ.51, ఛీ్బఛీ 16.04.2011 ద్వారా మార్గదర్శకాలు జారీ అయ్యాయన్నారు. ఖీఉఖీ ఉత్తీర్ణత ప్రమాణాలు ఇ/ఉగిఖికు 60% (90/150), ఆఇలకు 50% ( 7 5 / 1 5 0 ), ఖిఇ/ఖిఖీ/ౖరీఆ/ఠ్ఙ-ఖ్ఛటరిజీఛ్ఛిరఝ్ఝుకు 40% (60/150)గా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో ఖీఉఖీ స్కోరుకు 20% మరియు ఖీఖఖీ రాత పరీక్షకు 80% వెయిటేజీ ఆధారంగా మెరిట్ రూపొందుతుందన్నారు. ౖజిఅఉజీఛ్ఛిజూ ఉఛీఝ్బజీూ ఖీ్ఛుఛిజ్ఛిట, ఖిఛిజిూజూ అఛ్టిజీట్ట్ఛ (ౖజిఅఉజీఛ్ఛిజూ ఉఛీఝ్బజీూ), ౖజిఅఉజీఛ్ఛిజూ ృజీట్ఛఛిౌట, ౖఎఖీ, ౖటజీఛిజీజ్ఞజూ పోస్టులకు ప్రత్యేక ఖీఉఖీ అర్హత వర్తించదన్నారు.టెట్ ఆరోపణలపై కేసుల వారీగా వాస్తవాలు1. ఈడిగా ప్రభాకర్ - కర్నూలుఖిఇౌట్టట ృఖిఇ-2025లో ఖిఎఖీ పోస్టుకు దరఖాస్తు చేసి, హాకీ విభాగంలో ఖిఇౌట్టటఖట్ఛి ద్వారా ఎంపికైన ఎడిగా ప్రభాక్ర నిర్దేశిత టెట్ మార్కులు లేవనే ఆరోపణ వచ్చిందన్నారు. అయితే ఈ అభ్యర్థి టెట్ పరీక్షలకు హాజరయినట్లు మరియు 2018లో ్టఇ్ఛట-ఐఐ-ఆలో 77 మార్కులు సాధించినట్లు రికార్డుల్లో ఉందన్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే విచారణ కొనసాగుతోంది. విచారణ కమిటీ నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారమన్నారు. 2. జంపాల ఉష - కర్నూలుఆఇ-అ కేటగిరీకి చెందిన జంపాల ఉషపై కూడా నిర్దేశిత ఖీఉఖీ అర్హత లేదనే ఆరోపణ వచ్చిందన్నారు. అయితే 2011-2017 మధ్య ఔ్ఞఞ్బఞ్ఛ ఖీ్ఛుఛిజ్ఛిటట కోసం ప్రత్యేక ్టఇ్ఛట-ఐఐ ఉండేది కాదన్నారు. అభ్యర్థులు ్ఖజ్ఛిరఝ్ఝుజీఛిట ఖిఛిజ్ఛీుఛ్ఛి లేదా ఖౌఛిజ్ఛీజూ ఖ్టిఛీజ్ఛీటవిభాగాల్లో ్టఇ్ఛట-ఐఐ పరీక్ష రాసేవారన్నారు. ఆఇ అభ్యర్థులకు అప్పట్లో 50 శాతం, అంటే 75/150 మార్కులు ఉత్తీర్ణత ప్రమాణంగా ఉండేదన్నారు. జంపాల ఉష 2012 జనవరి, 2012 మేలో వరుసగా 79, 80 మార్కులు, 2017లో 76 మార్కులు సాధించారన్నారు. అందువల్ల అప్పటి నిబంధనల ప్రకారం ఆమె ఖీఉఖీ అర్హతను సంతృప్తి పరిచినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. 3. మిరియాల గాయత్రి సాయి శ్రీ - తూర్పుగోదావరిఇ కేటగిరీకి చెందిన మిరియాల గాయత్రి సాయి శ్రీపై ఖీఉఖీ అర్హత లేదనే ఆరోపణ నిర్ధారణ కాలేదన్నారు. ఇ అభ్యర్థులకు 90/150 మార్కులు కనీస అర్హత కాగా, ఆమె అ్కఖీఉఖీ-2024 ్టఇ్ఛట-ఐఐ-అ, ఖిఅ-ఖీ్ఛజూఞ్ఞలో 97.89 మార్కులు సాధించారన్నారు. అందువల్ల ఆమె ఖీఉఖీ అర్హతను సంతృప్తి పరిచినట్లు నిర్ధారించబడిందన్నారు. అనంతరం ఖిఇౌట్టట ఖట్ఛి కింద ఖిఅ-ఖీ్ఛజూఞ్ఞ పోస్టుకు ఎంపికై తూర్పుగోదావరి జిల్లాలో నియమితులయ్యారన్నారు. 4. ప్రగడ కళ్యాణి - విశాఖపట్నంఆఇ-అ కేటగిరీకి చెందిన ప్రగడ కళ్యాణిపై కూడా ఖీఉఖీ అర్హతపై ఆరోపణ వచ్చిందన్నారు. ఆఇ అభ్యర్థులకు 75/150 మార్కులు కనీస అర్హత కాగా, ఆమె అ్కఖీఉఖీ-2018 ్టఇ్ఛట-ఐఐ-అ, ఖౌఛిజ్ఛీజూ ఖ్టిఛీజ్ఛీటలో 75 మార్కులు సాధించారని తెలిపారు. అందువల్ల ఆమె నిర్దేశిత ఖీఉఖీ అర్హతను సరిగ్గా సాధించినట్లు రికార్డుల ఆధారంగా నిర్ధారించబడిందని తెలిపారు. ఆమె ఖిఇౌట్టట ఖట్ఛి కింద ఖిఅ-ఖౌఛిజ్ఛీజూ ఖ్టిఛీజ్ఛీట పోస్టుకు ఎంపికై విశాఖపట్నం జిల్లాలో నియమితులయ్యారన్నారు. 5. టెట్ అర్హత కలిగిన ఇతర అభ్యర్థులుఅదే విధంగా టెట్ అర్హత కలిగిన షేక్ నయాబ్ రసూల్, జక్కుల ఉదయలక్ష్మి, తాడిమర్రి మహమ్మద్ రఫీ, దేవరకొండ పవన్ కుమార్, తొగట చరణ్ రాజా తదితర అభ్యర్థుల విరాలను పరిశీలించగా సంబంధిత ఖీఉఖీ పేపర్లలో నిర్దేశిత మార్కులు సాధించినట్లు అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయన్నారు. వీరిలో షేక్ నయాబ్ రసూల్ (అ్కఖీఉఖీ ్టఇ్ఛట-ఐ-అ, 2022) 82.57, జక్కుల ఉదయలక్ష్మి (2024) 94.28, తాడిమర్రి మహమ్మద్ రఫీ (2022) 89.22, దేవరకొండ




పవన్ కుమార్ (2017) 77, తొగట చరణ్ రాజా (2024) 106 మార్కులు సాధించినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయని ఆమె తెలిపారు. 6. వి. చక్రపాణి రెడ్డి - చిత్తూరుఠ్ఙ-ఖ్ఛటరిజీఛ్ఛిరఝ్ఝు కేటగిరీకి చెందిన వి. చక్రపాణి రెడ్డిపై కూడా ఖీఉఖీ అర్హత లేదనే ఆరోపణ వచ్చిందన్నారు. ఠ్ఙ-ఖ్ఛటరిజీఛ్ఛిరఝ్ఝు అభ్యర్థులకు 40 శాతం, అంటే 60/150 మార్కులు కనీస అర్హత అని, ఆయన అ్కఖీఉఖీ-2024 ్టఇ్ఛట-ఐఐ-అ, ఖౌఛిజ్ఛీజూ ఖ్టిఛీజ్ఛీటలో 79.47 మార్కులు సాధించారన్నారు. అదనంగా ఇఖీఉఖీ ్టఇ్ఛట-ఐఐ-అలో 65 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అందువల్ల ఖీఉఖీ అర్హత విషయంలో వచ్చిన ఆరోపణ నిర్ధారణ కాలేదన్నారు. . అనంతరం ఆయన ఖిఇౌట్టట ఖట్ఛి కింద ఖిఅ-ఖౌఛిజ్ఛీజూ ఖ్టిఛీజ్ఛీట పోస్టుకు ఎంపికై కుప్పం పరిధిలో నియమితులయ్యారు.క్రీడా కోటా అభ్యర్థులపై ఆరోపణలకు సంబందించి ఖిఅక్క వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భరణి వివరణ ఇస్తూ..ఖిఇౌట్టట ఖట్ఛికు సంబంధించి 08.08.2025 నుంచి 14.08.2025 వరకు ఖీ్ఛుట్టజీర్ఛి ఖిఇౌట్టట ఖట్ఛి ఔజీట్టను ప్రచురించి, జఱజ్ఛీర్ఛుఛి ట్ఛఛీట్ఛటఞ్ఛజూకు అవకాశం కల్పించిందని ఆమె తెలిపారు. అనంతరం కూడా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించామన్నారు. ఖిఇౌట్టట ృఖిఇకు సంబంధించి గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 69 గిటజ్టీ ్టజీజీూటదాఖలైనప్పటికీ, అవి అ్క ఖ్టిఛ ఒఛీూ అఞౌఛిజ్ఛీబజీూ జారీ చేసిన ఒఛీూ ఛ్ఛిట్టజీజజీఛ్చిట నకిలీవి లేదా అసలైనవి కావనే అంశానికి సంబంధించినవి కావని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ౖఐఔ ూ.170, ఛీ్బఛీ 23.07.2026 ద్వారా అ్క ఒఛీూ అఞౌఛిజ్ఛీబజీూ జారీ చేసిన సర్టిఫికెట్ల ప్రామాణికతపై అంశం గౌరవ హైకోర్టు పరిశీలనలో ఉందన్నారు. 2017 నుంచి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదులు అందినట్లు ౖఐఔలో పేర్కొనబడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజిలెన్స్ శాఖను విచారణ పూర్తి చేసి నివేదికను కోర్టుకు సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. కాబట్టి ఈ అంశంపై తుది నిర్ణయం విచారణ ఫలితాల ఆధారంగానే ఉంటుందని ఆమె తెలిపారు. ఒఛీూ సర్టిఫికెట్లపై నిబంధనలుకేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం క్రీడాకారుల నియామకాల్లో సంబంధిత క్రీడా విభాగానికి చెందిన అధికారిక సంస్థల ద్వారా జారీ చేసిన ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ్టబజీూ్ఛజూ-జ్ఛూర్ఛిజూ ఛౌఝఞ్బజీూటఱ సంబంధిత ్టబజీూ్ఛజూ ఉ్ఛఛీట్టబజీూ లేదా ఖ్టిఛ అఞౌఛిజ్ఛీబజీూ, ఞ్ఛుట్ఛుఽజీర్ఛిటఞ్ఞ ఛౌఝఞ్బజీూటఱ సంబంధిత విశ్వవిద్యాలయం, ఖిఛిజిూజూ ఎ్ఛరఝ్ఛుటఱ సంబంధిత విద్యాశాఖ/క్రీడా అధికారి, ఓజ్ఛిజూ ఐఛీజ్ఛీ ఎ్ఛరఝ్ఛుటఱ ఖిఇౌట్టట అ్టజిౌటఞ్ఞ ౕజ ఐఛీజ్ఛీలో నియమిత అధికారి ధ్రువీకరణలు జారీ చేసే అధికారం ఉందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వచ్చిన సర్టిఫికెట్లను నియామక ప్రక్రియలో పరిశీలించడం జరిగిందన్నారు. ఒకే మండలానికి చెందిన ఒఛీూ క్రీడాకారులపై ఆరోపణ21 మంది అభ్యర్థులు ఒకే క్రీడా విభాగమైన ఒఛీూకు చెందినవారని, ఒకే మండలానికి చెందినవారని, వారిలో ఏడుగురు ఒకే కుటుంబానికి చెందినవారని ఆరోపణలు వచ్చాయన్నారు. సంబంధిత క్రీడా సర్టిఫికెట్ల ప్రామాణికతపై ప్రస్తుతం విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తై వాస్తవాలు నిర్ధారణ అయిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అలాగే ఒక క్రీడాకారుడు తన స్వస్థల జిల్లాలోనే తప్పనిసరిగా పోటీ చేయాలనే నిబంధన లేదని ఆంధ్రప్రదేశ్ ఒఛీూ అఞౌఛిజ్ఛీబజీూ తన లేఖలో స్పష్టం చేసిందన్నారు. క్రీడాకారుడు తాను ప్రస్తుతం చదువుతున్న లేదా పనిచేస్తున్న జిల్లాను కూడా ప్రాతినిధ్యం వహించవచ్చని అఞౌఛిజ్ఛీబజీూ పేర్కొందన్నారు. నొస్సం కరిష్మా - షేక్ ఇమామ్ హుస్సేన్భర్త, భార్య ఇద్దరూ ఖిఇౌట్టట ఖట్ఛి కింద ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారని, వారి ఒఛీూ సర్టిఫికెట్ల ప్రామాణికతపై సందేహాలున్నాయని ఆరోపణలు వచ్చాయన్నారు. ఇద్దరూ 11-13 నవంబర్ 2014లో విజయవాడలో జరిగిన ఖ్ఛుజీౌట ఐ్ఛుట-ృజీట్టటజీఛ్టి ఒఛీూ ఖీౌఞ్ఛుర్ఝుట్టలో రెండో స్థానం సాధించినట్లు రికార్డుల్లో ఉందన్నారు. ఇద్దరూ భార్యాభర్తలు అయినప్పటికీ, వారు పురుషులు, మహిళల వేర్వేరు విభాగాల్లో, వేర్వేరు బరువు కేటగిరీల్లో పోటీ చేసినందున వారి క్రీడా ప్రతిభను విడివిడిగా పరిగణించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. అలాగే క్రీడా పోటీలో పాల్గొనడానికి తప్పనిసరిగా విద్యాసంస్థలో నమోదు అయి ఉండాలనే నిబంధన లేదని ఆమె తెలిపారు. 2014లో షేక్ ఇమామ్ హుస్సేన్ కర్ణాటకలో ఆ.ఉఛీ చదువుతున్నప్పటికీ, తన నేటివిటీ ఆధారంగా కర్నూలు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆంధ్రప్రదేశ్ తరపున పోటీ చేసినట్లు ఆమె వివరించారు. పెద్ద అప్పలరాజు - ఆ్కూజీజ సర్టిఫికెట్ వివాదంపెద్ద అప్పలరాజు విషయంలో మొదట తప్పుగా తన సోదరుడి స్పోర్ట్స్ సర్టిఫికెట్ను ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లు ఆరోపణ వచ్చిందన్నారు. అయితే దరఖాస్తులలో తప్పులను సరిచేసుకునేందుకు చివరి దశలో అదనపు సమయం ఇవ్వబడిన సమయంలో, అభ్యర్థి తన ్టబజీూ్ఛజూ ఇజ్ఛిరఝఇజీూఞజిజీఇ ఛ్ఛిట్టజీజజీఛ్చిను ఛ్ఛిజూఞ్ఛ ఛ్ఛిట్టజీజజీఛ్చిగా అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ౖజిఅఉజీఛ్ఛిజూ ౖఛటజీజజీఛ్బజీూ సమయంలో కూడా అదే సర్టిఫికెట్ను సమర్పించారన్నారు. 2023లో ఎ్ఛలో జరిగిన 37వ ్టబజీూ్ఛజూ ఎ్ఛరఝ్ఛుట రికార్డుల్లో ౖఅ్యఅగా పేరు నమోదైన అంశంపై కూడా ఆమె స్పష్టత ఇచ్చారు. అసలు సర్టిఫికెట్లో అభ్యర్థి పేరు ౖఉ్పఅ అ్కఅఔఅ ఖఅఖ గానే ఉందని ఆమె తెలిపారు. కొనడ పద్మజ - అ్టజిజ్ఞబజీఛిట సర్టిఫికెట్శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొనడ పద్మజ విషయంలో 2021లో అ్క ఖ్ఛుజీౌట ఐ్ఛుట-ృజీట్టటజీఛ్టి అ్టజిజ్ఞబజీఛిట ఇజ్ఛిరఝఇజీూఞజిజీఇటలో పాల్గొని రెండో స్థానం సాధించిన విషయంపై, ఆమె వయస్సు మరియు గత క్రీడా రికార్డులపై సందేహాలు వ్యక్తమయ్యాయన్నారు. అయితే అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, సంబంధిత అ్టజిజ్ఞబజీఛిట అఞౌఛిజ్ఛీబజీూ సమర్పించిన ్ఖజ్ఛ్టిజీఛ్బజీూ/ఉౌటరఝ-ఐఐ ఆధారంగా ఆమె క్రీడా విజయాన్ని చెల్లుబాటు అయ్యేదిగా పరిగణించినట్లు ఆమె తెలిపారు. ఎ..ఖుూ.4, ఛీ్బఛీ 19.04.2025లోని వర్తించే నిబంధనల ప్రకారం ఆమెను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. ఖౌజ్టఛ్బజూజూ సర్టిఫికెట్లపై వివరణశ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన ఖౌజ్టఛ్బజూజూ ఛ్ఛిట్టజీజజీఛ్చిటపై కూడా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని, ముఖ్యంగా ఉౌటరఝ-ఐఐను సంబంధిత అఞౌఛిజ్ఛీబజీూ అధ్యక్షుడు జారీ చేయగలరా అనే అంశంపై సందేహాలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఖౌజ్టఛ్బజూజూ అఞౌఛిజ్ఛీబజీూ ౕజ ఐఛీజ్ఛీ ఖిఅక్క వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్కు పంపిన లేఖలో, క్రీడాకారుల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో కూన రవి కుమార్కు అఛీజిట్ఛ ౖట్ఛఛీటఞ్ఞి ఖౌజ్టఛ్బజూజూ అఞౌఛిజ్ఛీబజీూ తరపున ఞఇౌట్టట ఛ్ఛిట్టజీజజీఛ్చిటను ్ఛటజీ జడ చేయడానికి అధికారం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అలాగే అఛీజిట్ఛ ౖట్ఛఛీటఞ్ఞి ఖౌజ్టఛ్బజూజూ అఞౌఛిజ్ఛీబజీూను 2026లో ఖిఅక్క గుర్తించినట్లు కూడా ఆమె వివరించారు.ఇ-ఉగిఖి కేటగిరీపై వచ్చిన ఆరోపణలుఇ-ఉగిఖి కేటగిరీపై ఆరోపణలు ఎదురైన అభ్యర్థుల విషయంలో, సంబంధిత సమర్థ అధికారి జారీ చేసిన ఉగిఖి సర్టిఫికెట్ ఆధారంగా నియామకం జరిగినట్లు ఆమె తెలిపారు. ఇటువంటి సందర్భాల్లో నిర్ణయం వ్యక్తిగత ప్రకటనల ఆధారంగా కాకుండా సమర్థ అధికారి జారీ చేసిన అధికారిక ధ్రువీకరణ పత్రాల ఆధారంగా తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.నియామక ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అధికారిక ఆధారాల పరిశీలనకే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని, విచారణలో ఏదైనా అక్రమం నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మరియు ఖిఅక్క వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి భరణి స్పష్టం చేశారు.

# 2 లక్షల సీడ్‌బాల్‌తో ఎన్టీఆర్ జిల్లాలో పచ్చదనానికి బాట



- పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**విజయవాడ: సెప్టెంబర్ 7,(మనం న్యూస్):** స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం వన్ ఎర్త్-వన్ లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సీడ్బాల్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పాల్గొన్నారు. పచ్చదనం పెంపు, జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత సాధించాలనే లక్ష్యంతో వన్ ఎర్త్-వన్ లైఫ్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు, సంస్థ వాలంటీర్లు తయారు చేసిన 2 లక్షల సీడ్బాల్స్ను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ సీడ్బాల్స్ ద్వారా ప్రకృతి పునరుత్పత్తికి, పచ్చదనం పెంపునకు అవకాశం కలుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం వన్ ఎర్త్-వన్ లైఫ్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. విద్యార్థులు, మహిళలు, యువతను పర్యావరణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో పర్యావరణ స్పృహ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, పరిశుభ్రత, రీసైక్లింగ్ తదితర అంశాలపై ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. అంతరించిపోతున్న దేశవాళీ విత్తనాలను సంరక్షిస్తూ, వాటిని ప్రజలకు ఉచితంగా పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంప్రదాయ విత్తన సంపదను భవిష్యత్ తరాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే మైక్రో గార్డెనింగ్, మొక్కల పెంపకం, విత్తనాల సంరక్షణ, వ్యర్థాల విభజన, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను పర్యావరణహిత జీవన విధానం వైపు నడిపించవచ్చని కలెక్టర్ అన్నారు. వన్ ఎర్త్-వన్ లైఫ్ ఫౌండర్ ఏలూరి లీలా



కుమారి మాట్లాడుతూ నగరాల్లో పచ్చదనం పెంచడంతో పాటు ప్రతి ఇంటికీ పర్యావరణ పరిరక్షణను చేరువ చేయాలనే ఉద్దేశంతో తమ సంస్థ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా మిద్దె తోటలను ప్రోత్సహిస్తూ గృహిణులకు మిద్దె తోటల పెంపకం, ఇంటి వ్యర్థాలతో కంపోస్టు తయారీ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో 'ధన్వంతరి వనం' పేరుతో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని వన్ ఎర్త్-వన్ లైఫ్ ఆధ్వర్యంలో చేపట్టామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఒక్కరోజు కార్యక్రమం కాదని, ప్రతి కుటుంబం, విద్యార్థి, మహిళ తమ రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాల్సిన బాధ్యత అని లీలా కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2 లక్షల సీడ్బాల్స్ను అనుకూలమైన కొండలు, అటవీ, బంజరు ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా వెదజల్లి, సహజంగా విత్తనాలు మొలకెత్తేలా చర్యలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ ఎర్త్ - వన్ లైఫ్ వాలంటీర్ టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరులో పారామౌంట్ షోరూం ప్రారంభం



**గుంటూరు సెప్టెంబర్ : 7 (మనంప్రతినిధి)** గుంటూరు నగరంలోని జేకేసీ రోడ్డులో ఆర్టీవో కార్యాలయం ఎదురుగా పారామౌంట్ షోరూం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పైనీరు సంస్థల చైర్మన్ చుక్కపల్లి రమేష్, హాజరై పారామౌంట్ షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సూర్యచంద్ర మాట్లాడుతూ. గత 15 సంవత్సరాలుగా మోటార్ ఫీల్డ్లో తమకు ఉన్న అనుభవంతో, కార్ సర్వీసింగ్, స్పేర్ పార్ట్స్తో పాటు అత్యాధునిక పరికరాలతో పారామౌంట్ షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్య అతిథి చుక్కపల్లి రమేష్ మాట్లాడుతూ సూర్యచంద్ర గత 15 సంవత్సరాలుగా మోటార్ ఫీల్డ్లో అనుభవం సంపాదించి, నేడు జేకేసీ రోడ్డులో పారామౌంట్ షోరూంను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కుని సూర్యచంద్రను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు టీటీడీలో ఉద్యోగ అవకాశాలు

- సెప్టెంబర్ 9న విజయవాడలో ఎంపిక ప్రక్రియ

- జిల్లా సైనిక సంక్షేమ అధికారి వై.ఈశ్వరరావు

**విజయవాడ,సెప్టెంబర్,07,(మనం న్యూస్):** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో నివసిస్తున్న మాజీ సైనికులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), తిరుమలలో సెక్యూరిటీ ఎగ్జిక్యూటివ్గా ఉద్యోగం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు ఇన్చార్జ్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి వై.ఈశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్మీ వెల్ఫేర్ ప్లేస్మెంట్ ఆర్గనైజేషన్ (సికింద్రాబాద్).. ఏపీ సైనిక్ సంక్షేమ శాఖ సహకారంతో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన మాజీ సైనికుల కోసం ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెక్యూరిటీ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపిక ప్రక్రియ సెప్టెంబర్ 9న ఉదయం 6 గంటల నుంచి విజయవాడ మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ఎంపికై విధుల్లో చేరే సమయానికి అభ్యర్థి వయస్సు 50 సంవత్సరాలు మించరాదని పేర్కొన్నారు. అర్హత కలిగిన మాజీ సైనికులు స్పోర్ట్స్/రన్నింగ్ షూస్తో ఎంపిక ప్రక్రియకు హాజరు కావాలని సూచించారు. ఎంపిక ప్రక్రియకు హాజరయ్యే మాజీ సైనికులు ఒరిజినల్ ఆధార్ కార్డు, పాన్ కార్డు, మాజీ సైనికుని ఐడీ కార్డు, డిశ్చార్జ్ బుక్, బ్యాంక్ పాస్బుక్, పదో తరగతి మార్కుల మెమో, 8 ఒరిజినల్ పాస్పోర్ట్ సైజు ఫొటోలు తీసుకురావాలన్నారు. అన్ని ధ్రువపత్రాలకు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు కూడా వెంట తీసుకురావాలని సూచించారు. ఎంపికైన మాజీ సైనికులకు నెలకు రూ. 24,743 వేతనంతో పాటు ఉచిత సింగిల్ వసతి కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన మాజీ సైనికులు ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి వై.ఈశ్వరరావు కోరారు.

# 11 నుంచి 24 వరకు జిల్లావ్యాప్తంగా ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే

- తొలిదశలోనే కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చు
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**విజయవాడ,సెప్టెంబర్ 7,(మనం ప్రతినిధి):** జిల్లాలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తాము అనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా రెండు వారాల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడంతో పాటు అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ సర్వేకు పూర్తి సహకారం అందించాలని, ఆరోగ్య సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను తెలియజేసి పరీక్షలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. శరీరంపై స్పర్శ తెలియని లేదా స్పర్శ తగ్గిన అనుమానాస్పద మచ్చలు కనిపించినట్లయితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా సర్వే బృందానికి తెలియజేసి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. కుష్ఠు వ్యాధికి సంబంధించిన లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా నియంత్రించడంతో పాటు, బాధితులకు సకాలంలో చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఎంపిక చేసిన పురుష ఆరోగ్య కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని ప్రతి ఇంటినీ సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబంలోని సభ్యులను ఆరోగ్య సిబ్బంది పరిశీలించి, కుష్ఠు వ్యాధికి సంబంధించిన అనుమానాస్పద లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తిస్తారని చెప్పారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇంటింటి సర్వేలో భాగంగా అనుమానిత కేసులను గుర్తించిన అనంతరం, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ద్వారా మరోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. వైద్య పరీక్షల్లో కుష్ఠు వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ - బహుళ ఔషధ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధికి సంబంధించిన పరీక్షలు, చికిత్సను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తులు చికిత్స విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనల మేరకు మందులు వినియోగించాలని సూచించారు. కుష్ఠు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించి, వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో నిర్వహించనున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులందరూ పరీక్షలకు సహకరించి, అనుమానాస్పద లక్షణాలు ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా తెలియజేయాలని సూచించారు. తొలిదశలో వ్యాధిని గుర్తించడం - సకాలంలో చికిత్స అందించడం - అంగవైకల్యాన్ని నివారించడం అనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ఈ సర్వేను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఆర్ఓ ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ బి.భాను నాయక్, డీఈఓ ఎల్.చంద్రకళ, పలువురు జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో రాష్ట్ర రెడ్డి సంఘాల సమాఖ్య కేంద్ర ప్రధాన కార్యాలయం ప్రారంభం

- ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన దొంతిరెడ్డి వేమారెడ్డి



**తాడేపల్లి, సెప్టెంబర్ 7, మనం న్యూస్:** రాష్ట్రంలోని రెడ్డి సంఘాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యంగా పనిచేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘాల సమాఖ్య కేంద్ర ప్రధాన కార్యాల యాన్ని తాడేపల్లిలో బై పాస్ రోడ్డులోని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దొంతి రెడ్డి వేమారెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్డి సంఘాల సమాఖ్య అధ్యక్షులు కూరపాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లా డుతూ గత రెండేళ్లుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న రెడ్డి సంఘాలను సమన్వయం చేస్తూ సమా ఖ్యను బలోపేతం చేస్తు న్నట్లు సమాఖ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 రెడ్డి సంఘాలు సమాఖ్యలో సభ్యత్వం పొందాయని,ఆయా సంఘాలు తమ కార్యకలాపాలను కొనసా గిస్తూనే సమాఖ్య ద్వారా ఐక్యంగా పనిచేస్తా యని ఆయన చెప్పారు.పేద రెడ్డి రైతులు, విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి, వారి అభివృద్ధికి కృషి చేయడమే సమాఖ్య ప్రధాన లక్ష్యమన్నారు.ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రెడ్డి సంఘాలను ఒకే గొడుగు కిందకు తీసుకు వచ్చి,ఉమ్మడి కార్యాచరణ తో ముందుకు తీసుకెళ్లేందు కు గత రెండేళ్లుగా కార్యవర్గం కృషి చేస్తోంద న్నారు. పేద విద్యార్థులకు సభ్య సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించి, వారు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహి స్తామని తెలిపారు. యోగి వెమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆర్.చంగారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సమాజంలో కూడా ఎంతో మంది పేదలు ఉన్నారని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యాలయాన్ని అందించిన వేమారెడ్డికి, ముఖ్య అతిథులుగా హాజరైనచంద్రశేఖర్రెడ్డి, రాఘవరెడ్డితో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన సంఘాల ప్రతినిధులకు సమాఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘాల సమైక్య అసోసియేషన్ అధ్యక్షులు గంగిరెడ్డి సంజీవరెడ్డి, కోశాధికారి మద్దిగ సుధీర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వేలం రామ్మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ, తారక రాంప్రసాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్రప్రదేశ్లో ఉన్న 22 రెడ్డి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం



- ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పీజీఆర్ఎస్
- నాణ్యమైన సేవలు అందించడం అధికారుల బాధ్యత
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 171 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,సెప్టెంబర్,07,(మనం న్యూస్): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో భాగస్వాములు కావాలని, అర్జీల పరిష్కార నాణ్యతలో రాజీలేకుండా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 171 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సేవలకు సంబంధించి 50, పోలీసు శాఖకు 33, పురపాలక పట్టణాభివృద్ధికి 24, పంచాయతీరాజ్కు 15 అర్జీలు వచ్చాయి. విద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలకు ఏడు చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 6, విద్యుత్ శాఖకు 4 అర్జీలు రాగా ఎండోమెంట్, ఇరిగేషన్, స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు శాఖలకు మూడు చొప్పున, డీఆర్డీఏ, ఉపాధి కల్పన, సమగ్ర శిక్షలకు రెండేసి చొప్పున, పశుసంవర్ధక, ఐసీడీఎస్, సమాచార, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, సాంకేతిక విద్యా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్నంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పీజీఆర్ఎస్ ద్వారా తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని బాధ్యతగా స్వీకరించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. పీజీఆర్ఎస్లో నమోదైన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో పాటు పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లకు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలి

- అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,సెప్టెంబర్,07,(మనం న్యూస్): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని.. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. దరఖాస్తు ఫారాలు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, అర్హులైన వారు ఈ నెల 16వ తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకొని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నమోదు, ఈ-కేవైసీ ధ్రువీకరణ ప్రక్రియను ఏడు పనిదినాల్లో పూర్తిచేయాలని కాలపరిమితిని నిర్ణయించడం జరిగిందన్నారు. వృద్ధాప్య పెన్షన్, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, డప్పు కళాకారులు, సంప్రదాయ చెప్పుల తయారీదారులు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్జెండర్ పెన్షన్ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని రకాల పెన్షన్లకు సాధారణంగా ఆధార్, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణపత్రం, సంబంధిత వర్గానికి అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుదారుల వివరాలు, సహాయక పత్రాలు, సాధారణ అర్హత, ఇప్పటికే ఉన్న పెన్షనర్ల డేటాబేస్, భౌతిక ధ్రువీకరణ నివేదిక, ఈ-కేవైసీ వివరాలు ఆధారంగా ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ దరఖాస్తులను పరిశీలిస్తారని.. అర్హత ఉన్న దరఖాస్తులను మాత్రమే సిఫార్సు చేస్తారన్నారు. ఈ దరఖాస్తులను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయిలో ఎస్జీఎస్డబ్ల్యూ, ఆర్టీజీఎస్, సెర్ప్ ద్వారా తుది పరిశీలన అనంతరం అర్హత కలిగిన దరఖాస్తులపై పెన్షన్ మంజూరుకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పీజీఆర్ఎస్ నందు ఇప్పటికే అర్జీని సమర్పించిన వారు కూడా తమ పరిధిలోని స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఈనెల 10న మంగళగిరిలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



మంగళగిరి, సెప్టెంబర్ 7, మనం న్యూస్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి గారు నేడు ఉదయం నియోజకవర్గ కార్యాలయం లో పట్టణ, మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి వేమారెడ్డి మాట్లాడుతూ, మంగళగిరి నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం లో ఈ నెల 10వ తేదీన నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. ఈ సమావే శానికి పార్టీ ముఖ్య విభాగాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, రైతు, యువత, మహిళా, విద్యార్థి విభాగాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.9వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ పరిశీలకులు హాజరుకావా లని,12వ తేదీ నుండి 22వ తేదీ వరకు మండల, వార్డు స్థాయిలో నిర్వహించే సమావేశాలలో నియోజకవర్గ వివిధ విభాగ నాయకులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ మురు గుడు హనుమంత రావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మంగళగిరి మండల అధ్యక్షులు నారి వెంకట కృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల అధ్యక్షుడు తాడిపోయిన శివగోపయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, మంగళగిరి నియోజకవర్గ మేధావర్గం అధ్యక్షులు జంగా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి డోలాస్ నగర్లో రూ.1.4 కోట్లతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



తాడేపల్లి, సెప్టెంబర్ 07, మనం న్యూస్: మంత్రి నారా లోకేష్ గారి చొరవతో తాడేపల్లి డోలాస్ నగర్లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో నాయకులు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.4 కోట్ల వ్యయంతో 6 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఈ కమ్యూనిటీ హాల్ను నిర్మించనున్నారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్నేహ ఫౌండేషన్ వారి రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో పాటు, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ రూ.40 లక్షల నిధులను వినియోగించనున్నారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అగ్రపథాన నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు దూసుకెళ్తోందని అన్నారు. గుంటూరు పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ గారి చొరవతో మంగళగిరి నియోజకవర్గం రూపురేఖలు వేగంగా మారుతున్నాయని అన్నారు. సొంత నిధులతో వడ్డేశ్వరం, నవులూరు, ఆత్మకూరు, మంగళగిరి బాప్టిస్ట్ పేటతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో క్రిస్టియన్ స్మశాన వాటికలను అభివృద్ధి చేశారని తెలిపారు. నియోజకవర్గంలో పలు చోట్ల ఎస్సీ కమ్యూనిటీ భవనాలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, దార దాసు, జంజు మరియదాసు, పాస్టర్లు కుమ్మరిగుంట రవికుమార్, కందుకూరి కాలేబు, నాయకులు గుద్దంటి నాగేశ్వరరావు, తాడిబోయిన భాస్కర్, ఎండీ ఇబ్రహీం, ఇట్టా భాస్కర్, బెజ్జం రామకృష్ణ రావు, దానబోయిన సుందరరావు యాదవ్, ఆద్దంకి మురళి, అన్నెం కుసుమ, రావుల శిరీషరెడ్డి, కేలి వెంకటేశ్వరరావు, వీరదాసు సుధాకర్, ఉప్పు వెంకటేశ్వరరావు, కుందుర్తి కోటేశ్వరరావు, కుమార్, వల్లభాపురం పీటర్ పాల్, మాగుంట రమేష్, గుద్దంటి చిన్ని, బుడ్డా రవి, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, షేక్ నాగుల్ మీరా, షేక్ చాంద్ బాషా, సిద్దెల కిరణ్, ఉద్దంటి బాలు, దామర్ల దుర్గారావు, మొఖమాటం విశాల, బక్క లావణ్య, అక్కల చెన్నయ్య, కంచర్ల శివప్రసాద్, తాడిబోయిన గోపి, తురక దుర్గారావు, కొట్టే శీను, గొల్లపూడి రాజా, కొర్రపాటి నాగరాజు, మాలపాటి దాసు, మేకల శివ, తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జిల్లాలో వినాయక ఉత్సవాలను అత్యంత భక్తి ప్రపత్తులతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం**

**సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



విజయవాడ: సెప్టెంబర్ 7,మనం ప్రతినిధి: జిల్లాలో గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తి ప్రపత్తులతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో ఉత్సవాల నిర్వహణ, వినాయక ప్రతిమల ఏర్పాటు, పందిళ్లకు అనుమతులు, విద్యుత్ భద్రత, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఏర్పాట్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో ఐదు లక్షల మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రపంచ రికార్డు సాధించడంతో పాటు, గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను ఘనంగా, భక్తి శ్రద్ధలతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియపై నిర్వాహకులకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా పందిళ్లను ఏర్పాటు చేయరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రధాన రహదారులను పూర్తిగా లేదా పాక్షికంగా మూసివేసేలా పందిళ్లను ఏర్పాటు చేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. గణేష్ పందిళ్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడం, తద్వారా ప్రజారోగ్యం, జలచరాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత లేని లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ప్రసాదాలను పంపిణీ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నిర్వాహకులకు ముందస్తుగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా విద్యుత్ శాఖ అధికారి యు.హనుమయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏవి.శంకర్రావు, జిల్లా ఆర్అండ్బీ అధికారి, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు బిట్ర వెంకటేష్, వై. కిషోర్, లోయ బాలకృష్ణ, జీవీఎస్ రమణమూర్తి, వి. పల్లప రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు

- జిల్లా కలెక్టరేట్లో ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ
- కార్యక్రమ విశిష్టతను చాటిచెప్పిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,సెప్టెంబర్,07,(మనం ప్రతినిధి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. స్వచ్ఛతను ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్లకార్డులు, బ్యానర్లతో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం నివారణ, చెత్త నిర్వహణ, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా చూడటం, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై నినాదాలు చేస్తూ స్వచ్ఛత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్లాస్టిక్ కవరు వాడకు... ప్రాణాలను తీయకు.. అనే నినాదంతో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ వస్తువులను వినియోగించాలని సూచించారు. తడి, పొడి చెత్త నుండి ఎరువు... చేస్తే ఉండదు బరువు అంటూ చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి నిర్వహించాల్సిన ఆవశ్యకతను వివరించారు. తడి చెత్తను సక్రమంగా వినియోగిస్తే సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని, తద్వారా చెత్త సమస్యను తగ్గించవచ్చని అవగాహన కల్పించారు. డ్రైన్లలో చెత్త వేయకు... దోమలకు ఇల్లు కట్టకు.. అనే నినాదంతో డ్రైనేజీల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించి ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. పచ్చదనం... ప్రకృతి ధనం.. అనే సందేశంతో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చెత్తను నిర్దేశిత విధానంలో నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీవో సీతా మహాలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ మార్కెట్లో మన ఎంఎస్ఎంఈలు!

- పరిశ్రమల రాణింపునకు ఎగుమతులకు కొత్త ద్వారాలు
- 200కు పైగా ఎంఎస్ఎంఈలు.. 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు
- 100 ఎగుమతి ఒప్పందాలు, రూ. 100 కోట్ల వ్యాపార అవకాశాలు లక్ష్యం
- ఏపీ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- ఎంఎస్ఎంఈలను కొత్త అంతర్జాతీయ మార్కెట్లను చేరువ చేసేందుకు కృషి
- ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ మనోహరన్

**(విజయవాడ,మనం బ్యూరో):** రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు దేశీయ మార్కెట్లకే పరిమితం కాకుండా ప్రపంచ మార్కెట్లలో పోటీపడే స్థాయికి ఎదగాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలో ఔత్సాహిక పారిశ్రామిక వాతావరణాన్ని బలోపేతం చేస్తూ 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' విధానంతో ఉద్యోగాలను కోరుకునే వారిని ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఏపీ ఎంఎక్స్డీపీ)లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈలను అంతర్జాతీయ ఎగుమతులకు సిద్ధం చేయడం లక్ష్యంగా విజయవాడలోని నోవాటెల్ హోటల్లో సోమవారం ఏపీ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్-2026 కార్యక్రమం ప్రారంభమైంది. ర్యాంప్ కార్యక్రమం స్ఫూర్తితో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఇండియా ఎస్ఎంఈ ఫోరం భాగస్వామ్యంతో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ మనోహరన్తో పాటు అంతర్జాతీయ కొనుగోలుదారులు, రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈ లకు అంతర్జాతీయ మార్కెట్లను చేరువ చేయడం, విదేశీ కొనుగోలుదారులతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలను ఏర్పరచడం లక్ష్యంగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 200కు పైగా ఎంఎస్ఎంఈలు, 34 మంది అంతర్జాతీయ కొనుగోలు దారులు పాల్గొంటున్నారు. బుర్కినా ఫాసో, కామెరూన్, కోట్ డి ఐవరీ, ఘనా, జపాన్, శ్రీలంక, దక్షిణాఫ్రికా, జాంబియా, జింబాబ్వే తదితర దేశాల నుంచి కొనుగోలుదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, పెట్టుబడులు, అభివృద్ధి రంగాల్లో ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు అంతర్జాతీయ కొనుగోలుదారులతో నేరుగా చర్చించి తమ ఉత్పత్తులకు కొత్త మార్కెట్లను అన్వేషించడం జరుగుతుందన్నారు. ప్రపంచ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా మన ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తుల నాణ్యత, ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్ ద్వారా కనీసం 100 ఎగుమతి ఒప్పందాలు, ఆర్డర్లు సాధించడంతో పాటు సుమారు రూ. 100 కోట్ల మేర ఎగుమతి వ్యాపార అవకాశాలను సృష్టించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ మనోహరన్ మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి కొనుగోలుదారులను ఆంధ్రప్రదేశ్కు ఆహ్వానించడం ద్వారా రాష్ట్ర ఎంఎస్ఎంఈలకు కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కొనుగోలుదారులు -ఎంఎస్ఎంఈల మధ్య జరిగే చర్చలను వాస్తవ వ్యాపార ఒప్పందాలు, ఎగుమతి ఆర్డర్లు, దీర్ఘకాలిక అంతర్జాతీయ భాగస్వామ్యాలుగా మార్చడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్లో వ్యవసాయం-ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ యంత్ర పరికరాలు, వస్త్రాలు-దుస్తులు, ఎలక్ట్రానిక్స్ -ఎలక్ట్రికల్స్, ఔషధాలు -ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, ఆరోగ్యం-వెల్నెస్, సౌర విద్యుత్ పరికరాలు, రసాయనాలు, ఆటోమొబైల్-ఆటో కాంపోనెంట్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు తదితర 11 ప్రాధాన్యతా రంగాలకు చెందిన సంస్థలు పాల్గొంటున్నాయన్నారు .ఇండియా ఎస్ఎంఈ ఫోరం అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలు కేవలం ఉత్పత్తిదారులుగా కాకుండా ప్రపంచ మార్కెట్లలో పోటీపడగలిగే స్థాయి సరఫరాదారులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ కొనుగోలుదారులను నేరుగా విజయవాడకు తీసుకురావడం ద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునే అవకాశాన్ని సులభతరం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల ద్వారా తక్షణ ఆర్డర్లతో పాటు పునరావృత వ్యాపారం, భాగస్వామ్యాలు, దీర్ఘకాలిక మార్కెట్ సంబంధాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రధాన విజయరామ్, నీలపు విజయానంద రెడ్డి, నల్లపనేని మురళీమోహన్, చిన్న రాజు, బండారు రవికాంత్, సత్యనారాయణమూర్తి , ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, అంతర్జాతీయ కొనుగోలుదారులు, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కంటెంట్ క్రియేషన్ స్టూడియో, ల్యాబ్లను సద్వినియోగం చేసుకోవాలి



- యువత సృజనాత్మకతకు కంటెంట్ క్రియేషన్ స్టూడియో వేదిక
- 'లోకల్ టాలెంట్ - లోకల్ ఇన్కమ్'కు ప్రోత్సాహం
- పర్యాటక, సాంస్కృతిక వైభవానికి డిజిటల్ ప్రచారం

**విజయవాడ, సెప్టెంబరు 7 (మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంటెంట్ క్రియేషన్ స్టూడియో, ల్యాబ్లను యువత, మహిళలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. 'ఆరెంజ్ ఎకానమీ'లో భాగంగా సృజనాత్మకత, డిజిటల్ మీడియా, పర్యాటకం, సంస్కృతి, ఉపాధిని అనుసంధానం చేస్తూ యువతకు కొత్త అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కంటెంట్ ల్యాబ్లో వీడియో రికార్డింగ్, ఎడిటింగ్, లైవ్ స్ట్రీమింగ్ వంటి ప్రొఫెషనల్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంటెంట్ తయారీ, వీడియో చిత్రీకరణ, ఎడిటింగ్, కథనం, బాధ్యతాయుతమైన సోషల్ మీడియా వినియోగంపై శిక్షణ అందిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, గ్రామీణ యువతలోని ప్రతిభను గుర్తించి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలుగా మలచేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, పండుగలు, స్థానిక వంటకాలు, జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలను డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసేలా నాణ్యమైన కంటెంట్ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. తద్వారా 'లోకల్ టాలెంట్ - లోకల్ ఇన్కమ్'తో పాటు జిల్లాకు విస్తృత పర్యాటక, సాంస్కృతిక ప్రచారం లభిస్తుందన్నారు. కంటెంట్ స్టూడియో, ల్యాబ్ వినియోగం, శిక్షణకు సంబంధించిన వివరాల కోసం కంటెంట్ ల్యాబ్ నిర్వాహకులు బివి రామకృష్ణ - 9885202025ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# నూతన భవనాలతో పరిపాలన సౌలభ్యం మరింత సులభం

- ప్రజలకు చేరువగా పాలన..
- కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక

**విజయవాడ,సెప్టెంబర్,07,(మనం న్యూస్):** ₹కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక రూ. 60 లక్షల జిల్లాపరిషత్ నిధులతో ఆధునికీకరించిన ఎన్టీఆర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరాన్ని, జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని సోమవారం విజయవాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాకు కొత్తగా ఏర్పడే పాలకవర్గానికి సమావేశ మందిరంతో పాటు అతిథి గృహాన్ని ఆధునీకరించి అన్ని మౌలిక వసతులతో ఈరోజు భవనాలను ప్రారంభించడం జరిగిందన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఆఖరి చైర్ పర్సన్ గా నేను ఉండడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. జిల్లాల సరిహద్దులు మాత్రమే మారినా మనం సేవ చేయాలనే ఉద్దేశం మాత్రం అలానే ఉంటుంది కాబట్టి అన్ని ప్రాంతాలు జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్ పర్సన్ లు శ్రీదేవి, కృష్ణంరాజు, జడ్పిటిసి సభ్యులు వేముల సురేష్, అన్నవరం ఎలిజిబెత్ రాణి, కొమరవెల్లి గంగాభవాని, జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి ఆనంద కుమార్, కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ రమణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..



